

ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -17 పేజీలు - 08 వెల - 06/-

మంగళవారం 29 ఏప్రిల్ 2025


## కాశ్మీర్‌లో కొనసాగుతున్న
# ఉగ్రవాదుల వేట

- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్



శ్రీనగర్,**ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)** ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో మిగతాది 2లో...

# అమరావతి అన్‌స్టాపబుల్

## రాజధాని గా చట్టబద్ధత :సీఎం చంద్రబాబు



**అమరావతి రాజధాని పనులు మే 2న ప్రధాని మోదీ చేతుల మీదుగా పునఃప్రారంభం**

**అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు సన్నాహాలు**

**ప్రపంచ ప్రఖ్యాత వర్సిటీలు అమరావతికి రాబోతున్నాయని వెల్లడి.**

**రైతులకు అండగా ఉంటామని, కొందరిని దత్తత తీసుకోవాలని విట్ ఛాన్సలర్‌కు విజ్ఞప్తి.**



అమరావతి**ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)** అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా చూడాలంటే ఫేజ్-2 భూసమీకరణ తప్పనిసరి అని ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని రైతులకు తెలిపారు. సోమవారం సాయంత్రం రాజధాని రైతులు, రైతుకూలీలతో ఉండవల్లి నివాసంలో చంద్రబాబు సుమారు గంటన్నరపాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాజధాని అభివృద్ధిపై రైతుల అపోహలకు సవివరంగా సమాధానాలు ఇచ్చారు. అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటులో చట్టం చేయిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రాజధాని అవసరాలకు అదనంగా భూమిని సమీకరించాల్సి ఉంటుందని వివరించారు. “గతంలో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి 5 వేల ఎకరాలు భూసేకరణ చేస్తే అంత ఎందుకని చాలా మంది ప్రశ్నించారు. ముందుచూపుతో అంత భూమి సేకరించబట్టే నేడు అంతర్జాతీయ విమానాశ్రయంతోపాటు పెద్ద పెద్ద హోటళ్లు, మాల్స్ వచ్చి అక్కడ భారీ ఎత్తున ఆర్థిక కార్యకలాపాలు పెరిగాయి. అక్కడ చుట్టుపక్కల భూముల ధరలూ పెరిగి రైతులకు మేలు చేకూరింది. అమరావతిలో కూడా అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాణాలకు మరికొంత భూమి అవసరం. రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, వారికి నష్టం కలిగేలా ఏ కార్యక్రమం.. నిర్ణయం ఉండదు.” అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం ఏమన్నారంటే.. అమెరికాలోని సిలికాన్ వ్యాలీకి దీటుగా ఇక్కడ ‘క్వాంటమ్ వ్యాలీ’ ఏర్పాటుకు కూడా పునాది వేస్తున్నామని వెల్లడించారు.
మిగతాది 2లో...

## ఓటీటీలు, సోషల్ మీడియాలో అశ్లీల కంటెంట్... కేంద్రానికి
# సుప్రీం నోటీసులు




**ఓటీటీ, సోషల్ మీడియాలో అశ్లీల కంటెంట్ నియంత్రణపై సుప్రీంకోర్టులో విచారణ**

**నియంత్రణ కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ**

**కేంద్ర ప్రభుత్వం, పలు ఓటీటీ, సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు జారీ**

**ఇలాంటి కంటెంట్‌తో మనసులు కలుషితమవుతాయని, నేరాలు పెరుగుతాయని కోర్టు ఆందోళన**

**కొన్ని నిబంధనలున్నాయని, మరిన్ని తెస్తామని కేంద్రం తరపున ఎస్జీ వెల్లడి**

2లో

# రాజ్యసభ అభ్యర్థిగా పాకా

- ఖరారు చేసిన బిజెపి అధిష్టానం
- విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి ఉప ఎన్నిక
- మంగళవారం మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ల దాఖలుకు తుది గడువు
- ప్రస్తుతం ఏపీ బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా ఉన్న పాకా సత్యనారాయణ
- పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నా... అధిష్టానం ఆయన వైపే మొగ్గు



2లో

# ఆప్కోస్ పై మంత్రి వర్గ ఉపసంఘం

## సభ్యులుగా నారాయణ, లోకేశ్, పయ్యావుల




అమరావతి, **ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ కార్పొరేషన్(ఆప్కోస)పై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకునే ప్రస్తుత వ్యవస్థపై సమీక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉపసంఘంలో మున్సిపల్ మంత్రి నారాయణ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారు. ప్రస్తుత వ్యవస్థ కంటే మరింత జవాబుదారీగా, సమర్థవంతంగా, పారదర్శకంగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియామకాలు, వారి సంక్షేమాన్ని ఎలా పెంపొందించాలన్న దానిపై నివేదిక ఇవ్వనుంది.

# ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తి

**10 జిల్లాలకు డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ల నియామకం**

**ఖరారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



# పద్మ అవార్డుల ప్రధానం

**- రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ**

న్యూఢిల్లీ,**ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. మిగతా 2లో...

# ఖజానా ఖాళీ చేసి నిందలు

**ఎల్కతుర్తిలో కేసీఆర్ ప్రసంగంపై తీవ్రంగా స్పందించిన రేవంత్ రెడ్డి**

**కేసీఆర్ ప్రసంగం అక్కసుతో ఉందని, స్పష్టత లోపించిందని విమర్శ**

**రాహుల్ గాంధీతో తనకు గ్యాప్ లేదని స్పష్టం చేసిన రేవంత్**

**మావోయిస్టులతో చర్చలకు శాంతి కమిటీ ఏర్పాటుపై జానారెడ్డితో సీఎం భేటీ**



**ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)** బీఆర్ఎస్ ఎల్కతుర్తిలో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రసంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ ప్రసంగం పూర్తిగా అక్కసుతో నిండి ఉందని, ఆయన మాటల్లో స్పష్టత కొరవడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు.రాష్ట్ర ఖజానాను కేసీఆర్ పూర్తిగా ఖాళీ చేసి, ఇప్పుడు ఆ నిందను కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారుమిగతాది 2లో...

# ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి సహకరించండి..

## ఢిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అగ్రగామి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను స్థాపించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి పూర్తిగా సహకరించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను.. మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. టమోటా పంటను అధికంగా పండిస్తున్న రాయలసీమ జిల్లాల్లో ఆపరేషన్ గ్రీన్స్ పథకం కింద మొదటి విడత రెండవ విడత మొత్త%శీ% రూ. 9.76 కోట్లు విడుదల చేయాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఆరు నెలల్లోపు మొత్తం ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయడానికి మిగిలిన గ్రాంట్ మొత్తం రూ. 34.17 కోట్లు విడుదల చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. రాయలసీమ జిల్లాల్లో రైతులు టమోటా పంటను అత్యధికంగా సాగు చేస్తారని కేంద్ర మంత్రికి వివరించారు. టమోటా ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్స్ ఏర్పాటుచేయడం ద్వారా పంట కోత తర్వాత నష్టం



జరగకుండా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని దక్షిణ ప్రాంతానికి ఈ కేంద్రాలు ఎంతో ముఖ్యమైనవని చెప్పారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందన్నారు.
ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో 175 పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్.. కేంద్ర మంత్రికి వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను అభివృద్ధి చేయడం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పీఎంకేఎస్‌వై స్కీమ్స్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలనుకునే వారు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా నేరుగా అప్లై చేసుకునేలా ఏపీకి వెసులుబాటు కల్పించాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఇప్పుడున్న ప్రక్రియ పెట్టుబడుల ప్రతిపాదనలను సకాలంలో సమర్పించడానికి ఒక అడ్డంకిగా ఉందన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి ఎంతో దోహదపడే ఈ అంశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సందర్భంగా తిరుపతి ఐఐటీలో ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం కింద రూ. 2.67 కోట్ల గ్రాంట్‌తో స్థాపించిన ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబందించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

(మొదటి పేజీ తరువాయి)
ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్త్వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది.
భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# అమరావతి అన్‌స్టాపబుల్

(మొదటి పేజీ తరువాయి)
"కృష్ణానదిపై మరో మూడు, నాలుగు వారధులు వస్తాయి. ఇన్నర్, ఔటర్ రింగు రోడ్లు వస్తాయి. దీనివల్ల ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతుంది. రాజధాని విస్తరించడం వల్ల పెద్ద ఎత్తున సంస్థలు, పెట్టుబడులు వస్తాయి. అదనపు భూసమీకరణ కారణంగా ఈ ప్రాంతంలో భూముల ధరలు పడిపోతాయనే అపోహలకు గురికావద్దు. అంతర్జాతీయ విమానాశ్రయం వస్తేనే అమరావతి అంతర్జాతీయ నగరంగా ఎదుగుతుంది. లేని పక్షంలో మున్సిపాలిటీగానే మిగిలిపోతుంది. మీకు అమరావతిని మున్సిపాలిటీగా చూడాలని ఉందా లేక అంతర్జాతీయ నగరంగా చూడాలని ఉందా? అమరావతి రాజధానిని విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు తీసుకెళుతున్నాం. ప్రధాని మోదీ మే 2న అమరావతి వస్తున్నారు. అమరావతి ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. ప్రధాని సభకు బంధుమిత్ర సపరివారంగా రావాలి."
"రాజధాని రైతుల త్యాగం కారణంగానే నేడు ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం చేసుకుంటున్నాం. ఎప్పటికీ రైతుల మంచి మనసును రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారు. దేవతల రాజధాని కాబట్టే కదిలించలేకపోయారు. మే 2 తర్వాత రాజధాని నిర్మాణం వేగవంతమవుతుంది. రైతులకు కేటాయించిన ప్లాట్లను కూడా అభివృద్ధి చేస్తాం." అని చంద్రబాబు భరోసా ఇచ్చారు.
రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా స్మారకచిహ్నం ఏర్పాటు చేయాలని రైతులు కోరగా, అందుకు సీఎం అంగీకరించారు. శాతవాహన కాలం నుంచి అమరావతి ఉద్యమం వరకు జరిగిన పరిణామలన్నీ క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని పరిధిలోని గ్రామ కంఠాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాల్లేని వారికి పట్టాలివ్వాలని రైతులు కోరగా ఈ కార్యక్రమాన్ని కూడా త్వరలోనే చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. అమరావతి ఏకైక రాజధానిగా పార్లమెంటులో చట్టం చేయాలని రాజధాని రైతులు కోరగా సీఎం తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. గత 10 ఏళ్లలో హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నందునే ఆ ప్రతిపాదన చేయలేకపోయామన్నారు. రైతుల ప్లాట్లకు రుణాలు ఇవ్వడం లేదని ఓ రైతు సీఎంకి ఫిర్యాదు చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. వెంటనే బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. రాజధాని రైతులకు ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిపై నమ్మకం కలిగించేందుకే తాను కూడా ఇక్కడే స్థలం కొని ఇల్లు కట్టుకుంటున్నానని సీఎం తెలిపారు. అనంతరం రాజధాని రైతులు మాట్లాడుతూ.. తమకు ఎలాంటి సమస్యలు లేవని, కేవలం కొన్ని అపోహలు మాత్రమే ఉన్నాయని, వాటిని ముఖ్యమంత్రి తొలగించారని అన్నారు. సమావేశంలో మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

### ఓటీటీలు, సోషల్ మీడియాలో
# అశ్లీల కంటెంట్... కేంద్రానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
ఓటీటీ వేదికలు, సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్న అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌ను నియంత్రించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు ఓటీటీ, సోషల్ మీడియా సంస్థలకు సోమవారం నోటీసులు జారీ చేసింది.
జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఓటీటీ, సోషల్ మీడియాలో లైంగికంగా అసభ్యకరమైన కంటెంట్‌ను నిషేధించేందుకు, కట్టడి చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించాలని, ఇందుకోసం ఒక జాతీయ కంటెంట్ నియంత్రణ అథారిటీని ఏర్పాటు చేయాలని ఐదుగురు పిటిషనర్లు తమ వ్యాజ్యంలో కోర్టును అభ్యర్థించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.
విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఈ తరహా కంటెంట్ నియంత్రణకు సంబంధించి ఇప్పటికే కొన్ని నిబంధనలు అమల్లో ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని కఠిన నిబంధనలను అమలు చేస్తామని ఆయన ధర్మాసనానికి తెలిపారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి అభ్యంతరకరమైన కంటెంట్ వల్ల కేవలం పిల్లలు, యువత మాత్రమే కాకుండా పెద్దల ఆలోచనలు కూడా కలుషితం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది సమాజంలో వికృత పోకడలకు, అసహజ లైంగిక ధోరణులకు దారితీసే ప్రమాదం ఉందని పేర్కొంది. తద్వారా దేశంలో నేరాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. అయితే, విచారణ సమయంలో పిటిషనర్లు పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాలకు సంబంధించిన అంశాన్ని లేవనెత్తారని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రస్తావించారు. ఇప్పటికే న్యాయస్థానాలు పరిపాలన, కార్యనిర్వాహక విషయాల్లో జోక్యం చేసుకుంటున్నాయనే ఆరోపణలు తమపై వస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో, తదుపరి విచారణలో కేంద్రం, సంబంధిత సంస్థలు తమ స్పందనను తెలియజేయాల్సి ఉంటుంది.

# ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తి

**ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 10 జిల్లాలకు సంబంధించి జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ల నియామకాలను ఖరారు చేశారు.

**వివిధ జిల్లాల డీసీసీబీ చైర్మన్లుగా నియమితులైన వారు:**
శ్రీకాకుళం: శివల సూర్యనారాయణ
విజయనగరం: కిమిడి నాగార్జున
విశాఖపట్నం: కోన తాతారావు
గుంటూరు: మాకినేని మల్లికార్జునరావు
కృష్ణా: నెట్టెం రఘురాం
నెల్లూరు: ధనుంజయ రెడ్డి
చిత్తూరు: అమ్మస రాజశేఖర్ రెడ్డి
అనంతపురం: కేశవ రెడ్డి
కర్నూలు: డి. విష్ణువర్ధన్ రెడ్డి
కడప: సూర్యనారాయణ రెడ్డి

**వివిధ జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్లుగా నియమితులైన వారు:**
శ్రీకాకుళం: చౌదరి అవినాష్
విశాఖపట్నం: కోట్ని బాలాజీ
విజయనగరం: గొంప కృష్ణ
గుంటూరు: వర్తనం హరిబాబు
కృష్ణా: బండి రామకృష్ణ
నెల్లూరు: జి. నాగేశ్వరరావు
చిత్తూరు: సుబ్రహ్మణ్యం నాయుడు
అనంతపురం: నెట్టం వెంకటేశ్వరులు
కర్నూలు: నాగేశ్వర యాదవ్
కడప: ఎర్రగొండ్ల జయప్రకాశ్

ఈ నియామకాలతో కీలకమైన సహకార రంగ సంస్థలకు కొత్త అధిపతులు వచ్చినట్లయింది. ప్రభుత్వం త్వరలోనే మరిన్ని నామినేటెడ్ పోస్టులను కూడా భర్తీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఎన్‌డిఏ రాజ్యసభ అభ్యర్థిగా పాకా

## ఖరారు చేసిన బిజెపి అధిష్టానం

అమరావతి,**ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం భర్తీపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. మందకృష్ణ పేరు ఖరారు అవుతుందన్న ఊహాగానాలకు తెరదించారు. ఎన్డీయే అభ్యర్థిగా పాకా వెంకటసత్యనారాయణను అధిష్ఠానం ప్రకటించింది. ఆయన ప్రస్తుతం ఏపీ భాజపా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభలో ఒక స్థానం ఖాళీ అయ్యింది. మరో రెండేళ్ల పదవీ కాలం ఉన్న నేపథ్యంలో ఉపఎన్నికకు ఎన్నికల సంఘం ఇటీ-వల నోటిఫికేషన్ విడుదల చేసింది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ గడువు ముగియనున్న నేపథ్యంలో.. భాజపా ఏపీ కోర్ కమిటీ- సమావేశమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి యూరప్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. పాకా వెంకటసత్యనారాయణవైపు మొగ్గు చూపిన పార్టీ అధిష్ఠానం ..ఆయన్ని అభ్యర్థిగా ఖరారు చేసింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.

# పద్మ అవార్డుల ప్రధానం

(మొదటి పేజీ తరువాయి)
భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

# ఖజానా ఖాళీ చేసి నిందలు

(మొదటి పేజీ తరువాయి)
. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, తనకు మధ్య దూరం పెరిగిందంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. రాహుల్ గాంధీతో తనకు ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని స్పష్టం చేశారు.అవసరాలకు అనుగుణంగా కేసీఆర్, ప్రధాని నరేంద్ర మోదీ తమ వైఖరిని మార్చుకుంటున్నారని విమర్శించారు. దేశానికి దివంగత ప్రధాని ఇందిరా గాంధీ లాంటి నాయకత్వం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డితో సమావేశమయ్యారు. ఈ భేటీ సందర్భంగా పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, రాష్ట్రంలో మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు వీలుగా ఒక శాంతి కమిటీని ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అంశంపై పార్టీలో తదుపరి చర్చల బాధ్యతను జానారెడ్డి, మరో సీనియర్ నేత కె. కేశవరావు చూస్తారని చెప్పారు.ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలని, వారు వెళితేనే పథకాలు ప్రజల్లోకి వెళతాయని అన్నారు. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయని అన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని హెచ్చరించారు.

# జెత్వానీ ఎవరో తెలీదు

**కుక్కల విద్యాసాగర్ కూడా నాకు తెలియదు**
**నేను జిల్లా అధికారిని కాదు..**
**దర్యాప్తు అధికారిని అంతకన్నా కాదు**
**సీఐడీ ప్రశ్నలకు పీఎస్ఆర్ జవాబులు**
**విచారణకు సహకరించని సీనియర్ ఐపీఎస్**
**నేటితో పోలీసు కస్టడీ పూర్తి**



విజయవాడ, **ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
'నేను జిల్లా అధికారిని కాదు.. ఏ కేసులోనూ దర్యాప్తు అధికారిని అంతకన్నా కాదు.. నాకేమీ తెలియదు..' సీఐడీ విచారణలో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు చెప్పిన సమాధానాలివి. ముంబై నటి కాదంబరి జెత్వానీ గానీ, వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ గానీ తనకు తెలియదని చెప్పారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆయన దాటవేత ధోరణిలో జవాబులిచ్చినట్లు తెలిసింది. జెత్వానీని వేధింపులకు గురిచేసిన కేసులో విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పీఎసఆర్(ఏ-2)ను మూడ్రోజులు కస్టడీలో విచారించేందుకు కోర్టు అనుమతించగా.. తొలిరోజు ఆదివారం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించినప్పుడు బీపీ ఎక్కువగా ఉండడంతో సీఐడీ అధికారులు ఆయన్ను తిరిగి జైలులోనే అప్పగించారు. సోమవారం ఉదయం జైలు నుంచి ముందుగా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చేసిన పరీక్షల్లో బీపీ 160/95గా ఉండడంతో విచారణకు తీసుకెళ్లారు. కానూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో సాయంత్రం 5 గంటల వరకు విచారించారు. దర్యాప్తు అధికారి (ఆర్ఐవో) ప్రసాద్ ఆధ్వర్యంలో రెండు బృందాలు ఆయన్ను ప్రశ్నించాయి. మొత్తం 82 ప్రశ్నలు సంధించాయి. జెత్వానీపై కేసు నమోదు చేయాలని ఎవరు ఆదేశించారని అడుగగా.. అసలామె ఎవరో తనకు తెలియదని పీఎసఆర్ బదులిచ్చారు. కుక్కల విద్యాసాగర్ ఎవరి ద్వారా కలిశారని అడుగగా.. ఆయన కూడా తనకు తెలియదని చెప్పారు. స్వాధీనం చేసుకున్న ఫోన్‌ను చూపించి అది ఎవరిదని ప్రశ్నిస్తే.. తనదేనని అంగీకరించారు.
ఉపయోగించిన సిమ్ నంబర్‌ను ప్రస్తావించగా.. అది కూడా తనదేనని చెప్పారు. జెత్వానీపై కేసు నమోదు చేయడానికి ముందు జగన్ నివాసాని(సీఎంవో)కి వెళ్లారు కదా అని అడుగగా.. వెళ్తే వెళ్లి ఉండవచ్చని దాటవేశారు. కోర్టు ఇచ్చిన మూడ్రోజుల కస్టడీ గడువు మంగళవారంతో ముగియనుంది. చివరిరోజు సీఐడీ మరో 80 ప్రశ్నలు సిద్ధం చేసినట్లు సమాచారం. విచారణ అనంతరం పీఎసఆర్‌ను జైలుకు తరలిస్తారు.

# జర్నలిస్టులందరికీ అక్రిడియేషన్ కార్డులు ఇవ్వాలి

### యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్)





**కర్నూలు కలెక్టరేట్ ..ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 28)**
కర్నూలు జిల్లాలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడియేషన్ కార్డులను ఇవ్వాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డి. విద్యాసాగర్,డి.చంద్రమోహన్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు విజయ్, మధు,నగర కార్యదర్శి మునిస్వామిలు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషను యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్)జిల్లా కమిటీ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది.కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా పి.చంద్రమోహన్,మధులు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వివిధ మీడియా సంస్థలో సామాజిక దృక్పథంతో ఎంతో మంది జర్నలిస్ట్ లు పనిచేస్తున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వ హాయంలో జర్నలిస్ట్ లకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.142జీఓ అమలు చేసి అక్రిడేషన్ కార్డులలో కోత పెట్టడంతో జర్నలిస్ట్ లకు నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం జర్నలిస్ట్ లకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారన్నారు.కాని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక,అక్రిడిటేషన్ లను మే నెల వరకు రెనివల్స్ కు మాత్రమే అవకాశం ఇవ్వడం బాధాకరం అన్నారు. ఆ రెనివల్స్ సమయం మే నెలకు పూర్తవుతుందని చెప్పారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా జూన్ నెలలో అక్రిడిటేషన్ లు రెనివల్స్ కాకుండా నూతన అక్రిడిటేషన్ లు మంజూరుచేయాలనీ వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక నాయకులు జి.విజయ్ కుమార్, కిషోర్,అసిఫ్,వి.విజయ్ కుమార్,నగర కోశాధికారి సంధ్యప్రసాద్,కల్లూరు మండలం కార్యదర్శి లోకేష్,నగర నాయకులు రాజు,దామోదరం సంజీవయ్య,సలీం మాలిక్,లక్ష్మన్న, సుధాకర్,వివిధ సంస్థల జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# నా బిడ్డ శ్రీ దుర్గ మరణానికి కారణం అపోలో హాస్పిటల్ వైద్యులే

## వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి -మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ షణ్ముగం












**చిత్తూర్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( రిపబ్లిక్ న్యూస్ )**
తన బిడ్డ మరణానికి అపోలో ఆస్పత్రి సౌజన్యం తో వున్న చిత్తూర్ ప్రభుత్వ ఆస్పత్రి కారణం అంటూ నిన్న రాత్రి చిత్తూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన స్వర్గీయ శ్రీ దుర్గ తండ్రి మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ షణ్ముగం, “ఈ రోజు చిత్తూర్ జిల్లా కేంద్రంలోని స్థానిక గాంధీ సర్కాల్ వద్ద ప్రజలను చైతన్యవంతులు చేసే కార్యక్రమంలో భాగంగా రేపటి నుండి అపోలో ఆసుపత్రి లీజు రద్దు చేసేంతవరకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు !షణ్ముగం గారు రిపబ్లిక్ మీడియా తో మాట్లాడుతూ, “నా బిడ్డను అపోలో సౌజన్యంతో జరుగుతున్న చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఎప్రల్ 21 వ తేదీ అడ్మిట్ చేసినప్పుడు CT scan తీయండి కనీసం అబ్జర్వేషన్ లో అయినా పెట్టండి అని బ్రతిమిలాడిన, హెడ్ ఇంజురీ ఏమీ లేదు అని రాతపూర్వకంగా ఇచ్చిన డాక్టర్లు 18 గంటల తర్వాత హెడ్ ఇంజురీ వల్ల మరణించింది అని పోస్టుమార్టం రిపోర్టు ఇవ్వడం అనేది డాక్టర్ల యొక్క నిర్లక్ష్యం కాదా నా బిడ్డ మరణానికి అపోలో యాజమాన్యం బాధ్యులు, అందుకే ప్రజాస్వామ్య పద్ధతులో అపోలో యాజమాన్యం లీజు రద్దు చేయాలని ప్రజా దండయాత్ర పేరుతో ప్రజలను చైతన్య వంతులు చేసే కార్యక్రమం చేపడతాను మాకు చట్టపరంగా న్యాయం జరగకపోతే న్యాయపరంగా పోరాటం చేస్తా, అవసరమైతే ఆత్మహత్య చేసుకోవడానికి అయినా సిద్ధమే కానీ అపోలో యాజమాన్యం లీజు రద్దు చేసి ప్రభుత్వం యొక్క సౌజన్యంతో ఆసుపత్రిని నడపాలని ఏకైక నినాదంతో ముందుకు వెళతా అన్నారు, “ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శోభారాణి మరియు స్టేట్ మీడియా ఇంచార్జ్ %వీ%. సాధిక్ ఖాన్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రవీంద్ర రాజు రాష్ట్ర కార్యదర్శి రుద్రయ్య రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సి.వి. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ

## వక్ఫ్ రాజ్యాంగం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీ







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 28 )**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కర్నూలు లో ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు నగరంలోని పాతబస్తీ పాత ఈద్గా, రాజ్ విహార, నంద్యాల చెక్ పోస్టు నుండి దాదాపు 5వేల పైగా ముస్లిం సోదరులు వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి హమీద్ పెరలేషన్ ఆఫ్ ముస్లిం అసోసియేషన్ ప్రెసిడెంట్ , ముస్లిం జేపీసీ కో కన్వీనర్, మౌలానా సయ్యద్ జాకీర్ అహ్మద్ , ముస్లిం వక్ఫ్ బోర్డ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ వైసిపి మద్దతు పలికింది. కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి నంద్యాల జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ ఇతర నాయకులు సిపిఎం నాయకులు క్రిస్టియన్ మైనారిటీ నాయకులు అందరూ కలిసి ఈ ర్యాలీకి మద్దతు ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాలరాసే విధంగా కొత్త బిల్లులో రూపొందించారని తాము కాపాడుకుంటున్న 9 లక్షల ఎకరాల వక్ఫ్ భూములపై కన్నేసారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఈ బిల్లును రద్దు చేసేంతవరకు తాము పోరాటం చేస్తామని ముస్లిం మైనార్టీ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం సోదరులు చేపట్టిన మహా నిరసన ర్యాలీకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి పాణ్యం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తో పాటు మైనార్టీ మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి



**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్**
గర్భిణీలు క్రమం తప్పకుండా నిత్యం పోషకాహారం తీసుకోవాలని ప్రముఖ స్త్రీ, ప్రసవ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్ కే సాబెరా పేర్కొన్నారు. బోట్ క్లబ్ ఉద్యానవనం లో న్యూరో స్టార్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. గర్భిణీలకు కొన్ని విటమిన్లు, మినరల్స్ అధికంగా అవసరమవుతాయని అందుకు గాను తాజా పండ్లు ,ఆకుకూరలు, పాల ఉత్పత్తులను తీసుకోవాలని అన్నారు .ప్రతి మహిళ జీవితంలో మెనూపాజ్ దశ వస్తుందని ఈ సమయంలో హార్మోన్ల ప్రభావంతో బరువు పెరగడం సహజమన్నారు. ప్రతి మహిళకు 45 మధ్యస్థ వయసులో మెనోపాజ్ వచ్చి పలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని అన్నారు. ఈ దశలో పొట్ట, నడుం భాగాలలో కొవ్వు అధికంగా చేరి బరువు పెరుగుతారని అన్నారు. జన్యుపరమైన కారణాల వలన కూడా ఈ వయసులో కొందరికి మోకాళ్ళ నొప్పులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు గాను వయసు తారతమ్యత లేకుండా వాకింగ్ చేయాలని అన్నారు. సమతుల్యహారాన్ని పరిమితంగా తీసుకోవాలని సాబెరా తెలిపారు. వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ , కార్యదర్శి దాసరి శ్రీధర్, యనమల రామం, రవిశంకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తమపై అక్రమ కేసులను ఎత్తి వేయాలి...

## శ్రీరామ రెసిడెన్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 28)**
శ్రీరామ రెసిడెన్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు వారి సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రంజీత్ బాషకు వినతి పత్రం అందించారు. తమ వెంచర్లో ఏఆర్ కానిస్టేబుల్ శ్యామ్ విద్యా సాగర్ నివాసం ఉంటూ కాలనీలోని మహిళలతో, పిల్లలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వారు తెలిపారు. కానిస్టేబుల్ కాలనీ వాసులను భయపెడుతు మాకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చంపుతామని భయపెడుతున్నారని వారు కలెక్టర్ కు వివరించారు. శ్యామ్ విద్యాసాగర్ కుమారులు సైతం కాలనీలో దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు తెలిపారు. వీరిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. తమ వెంచర్లో ఓకిరాణం షాపు విషయంలో గోడవ చోటుచేసుకుందని ఈఘటనపై నాగులాపురం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేసి విద్యాసాగర్ ను మందలించారని కాలనీ వాసులు తెలిపారు. కాలనీలో అందరూ మంచి గా ఉండాలని గొడవలు వద్దు అని చెప్పినందుకు అసోసియేషన్ నాయకులపై అసభ్యంగా మాట్లాడి దాడి చేశారన్నారు. ఈఘటన పై నాగులాపురం స్టేషన్ లో కేసు నమోదు అయ్యిందన్నారు. విద్యా సాగర్ ను సస్పెండ్ చేసి ఈకేసులో వారిని రిమాండ్ కు తరలించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కాలనీలో దాదాపు 15మంది పై అక్రమంగా ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారని తమపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు.

# నంద్యాల ప్రభుత్వ ఐటిఐ నందు ప్రవేశములకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం.

**నంద్యాల ఏప్రిల్ 28( రిపబ్లిక్ న్యూస్) :**నంద్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ప్రవేశములకు ధరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు కళశాల ప్రిన్సిపాల్ శ్రీ పి.ప్రసాద్ గారు తెలిపారు. నంద్యాల ప్రభుత్వ ఐటిఐ లో చేరదలుచుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఏప్రిల్ 29 వ తేది నుండి మే 24 వ తేది సాయంత్రం 5:00 గంటల వరకు **iti.ap.gov.in**అను వెబ్‌సైట్ లో ధరఖాస్తు చేసుకోగలరు. వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 29 వ తేది నుండి మే 26 సాయంత్రం 5:00 గంటల లోపు నంద్యాల ప్రభుత్వ ఐటిఐ నందు తమ సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థులు జూన్ 2 వ తేది నుండి జూన్ 10 వ తేదిలలో డోన్ ప్రభుత్వ ఐటిఐలో జరుగు కౌన్సిలింగ్ నకు విద్యార్థులు తమ ఓరిజినల్ సర్టిఫికేట్లతో హజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. ఐ.టి.ఐ. విద్యార్హతతో కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల యందు అనేక ఉద్యోగ అవకాశాలు కలవు. 10 వ తరగతి పాస్ %ಡ% ఫెయిల్ అయిన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు.ఒక సంవత్సరం కోర్సులు మెకానిక్ డీజిల్ .వెల్డర్‌రెండు సంవత్సరాల కోర్సులు డ్రాఫ్ట్స్ మెన్ సివిల్‌ఎలక్ట్రీషియన్ ఫిట్టర్ రెఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ టెక్ కోర్సులు కలవని ఆసక్తి గల విద్యార్థులు కింది అడ్రస్ లో లేనియెడల కింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ తెలిపారు అడ్రెస్స్ : హెచ్పి పెట్రోల్ బంక్ ఏదురుగా, కేసి నూనెపల్లి నంద్యాల9866022452,9666712370,9581255243..

# పొగాకు పంటను తక్షణమే పొగాకు కంపెనీలు కొనుగోలు చేయాలి

### కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి..





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 28):** పండించిన పొగాకు ఉత్పత్తులను సరైన ధరకు కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ పొగాకు రైతులు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. కొన్ని టొబాకో కంపెనీ ప్రతినిధులు పొగాకు పండిస్తే అధిక ధర కు కొనుగోలు చేస్తామని చెప్పడంతో వేల ఎకరాల్లో పొగాకు పంట సాగు చేశాక ఇప్పుడు కొనుగోలు చేయక పోవడం వల్ల నష్ట పోతున్నామని రైతులు వాపోయారు. కోడుమూరు నియోజక వర్గ టిడిపి ఇన్చార్జి విష్ణు వర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి నేతృత్వంలో బాధిత పొగాకు రైతులు జేసిని కలిశారు. వివిధ పొగాకు కంపెనీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి దీనిపై నిర్ణయం తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను కోరారు. పడించిన పొగాకు ను కొనుగోలు చేయక పోతే ఎకరాకు 50 నుంచి 60 వేల పెట్టుబడి కూడా చేతికి రాకుండా పోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కోడుమూరు ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తామని రైతులకు హామీ ఇచ్చారు

# బకాయి వేతనాల చెల్లింపునకు కృషి చేస్తాం

## -నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్28-(రిపబ్లిక్ న్యూస్)**
‘నగరపాలక సంస్థలో పనిచేస్తున్న 24 మంది పారిశుద్ధ్య కార్మికుల ఆరు నెలల వేతనాలు మూడేళ్ల నుండి పెండింగ్లో ఉన్నాయి, వాటిని మంజూరు చేయండి’ అంటూ కేఎంసి వర్కర్స్ యూనియన్ నాయకులు వై.వి. రమణ, ఎం.వి. నారాయణల విజ్ఞాపనకు స్పందించిన కమిషనర్ యస్.రవీంద్ర బాబు, వేతనాల చెల్లింపునకు కృషి చేస్తామని హామీనిచ్చారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కేఎంసిడబ్ల్యూయూ నాయకులు, కార్మికులు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కాగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి





ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్ష అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. రిచ్మండ్ హెూమ్స్ నందు పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయాలని, చిన్నారుల కోసం ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు పి.వి.రామరాజు విన్నవించారు.
2. స్టాంటన్‌పురం నందు రహదారిను ఆక్రమించి, బోరు, కట్టెల పొయ్యి పెట్టి, మురుగునీరు మురుగు కాలువలో వెళ్ళనీయకుండా అడ్డంకిగా పెట్టారని స్థానికులు మరియమ్మ ఫిర్యాదు చేశారు.
3. వీకర్ సెక్షన్ కాలనీ నందు వీధి దీపాలు వెలగడం లేదని, రాత్రి సమయంలో అటువైపు పోయేందుకు కష్టంగా ఉందని స్థానికులు డి.చిన్న చంద్రయ్య, రాజు, రాములమ్మ తదితరులు విన్నవించారు.

## కాంగ్రెస్ ఆలూరు ఇన్చార్జి లక్ష్మీనారాయణ హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన...

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 28)**
కాంగ్రెస్ ఆలూరు ఇన్చార్జి లక్ష్మీనారాయణ దారుణ హత్య నేపథ్యంలో హత్య జరిగిన సంఘటన స్థలాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం పరిశీలించారు. ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ (60) ఆదివారం దారుణహత్యకు గురయ్యారు. అనంతపురం జిల్లా గుంతకల్లు నుంచి స్వగ్రామమైన కర్నూలు జిల్లా చిప్పగిరికి కారులో వెళుతుండగా గుంతకల్లు పట్టణ శివారులోని చిప్పగిరి రైల్వే బ్రిడ్జి స్పీడ్ బ్రేకర్ వద్ద గుర్తు తెలియని దుండగులు (ఏపీ03 వై 1899) టిప్పర్ తో కారును వేగంగా ఢీకొట్టి లక్ష్మీనారాయణను ఆదివారం హత్యకు గురి చేశారు. సోమవారం జిల్లా ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్యకు గల కారణాల పై జిల్లా ఎస్పీ ఆరా తీశారు. జిల్లా ఎస్పీ తో పాటు ఆదోని ఒన్ టౌన్ సిఐ శ్రీరామ్, చిప్పగిరి ఎస్సై సతీష్ , మంత్రాలయం ఎస్సై శివాంజల్ ఉన్నారు.

## మే 15 నుండి 30 వ తేదీ లోపు

# పొగాకు కొనుగోలు చేయాలి

### పొగాకు కంపెనీ లను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య






**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 28: (రిపబ్లిక్ న్యూస్):** మే 15 నుండి 30 వ తేదీ లోపు పొగాకు కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పొగాకు కంపెనీ లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పొగాకు కొనుగోలుపై కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి, ఎ.డి మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ పొగాకు కొనుగోలు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అలా కాకుండా మంచి ధర ను ఇవ్వాలని సూచించారు..పూర్తిగా పొగాకు పంటను %May% 15 నుండి 30 వ తారీఖు లోపు కొనుగోలు చేయాలని జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. %SCAP% (సిరి పొగాకు) కు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఓర్వకల్లు లో ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని %GPI Company% ని ఆదేశించారు. బీడి పొగాకు , నాటురకం పొగాకు ను కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని %ITC, GPI, VST, Alliance, Deccan Tobaco, SST, PTP Ltd%, కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు.ఈ విషయం పై పొగాకు కంపెనీ ప్రతినిధులతో మరొక సమావేశం నిర్వహించి జిల్లాలో పండించిన పొగాకును పూర్తిగా, మంచి ధరలతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని జేసీ తెలియజేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి, సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు .

## జనరిక్ దుకాణాలను ఏర్పాటు చేయించండి

### ముఖ్యమంత్రికి కొత్తూరు సత్యం లేఖ



**కర్నూల్ లో ప్రతినిధి ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సహించాలని జనత ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో తెలుపుతూ రాష్ట్రంలో మధ్య తరగతి పేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, అనుకోని విధంగా అనారోగ్యానికి గురైతే చికిత్స కంటే మందుల కు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉందన్నారు. నానాటికి మందుల ధరలు పెరిగిపోతున్నాయని సామాన్యులకు అందుబాటులో లేని విధంగా ఉన్నాయన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలంలో జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటుకు సిద్ధపడాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అన్న క్యాంటీన్ ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే విధంగా జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటుకు సహకరించాలన్నారు. జనరిక్ మందులు సామాన్యులకు అందుబాటులో ఉంటాయని మంచి మందులు ఉంటాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు జనరిక్ మందులు రాసేందుకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. ఎవరైనా మందుల దుకాణదారులు జనరిక్ మందులు ఏర్పాటు కూడా సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజలు నీటిని వృద్ధ చేయకుండా పొదుపుగా వాడుకోవాలి





**హొళగుందబీబీ ప్రతినిధి ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
గ్రామ పంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతన కార్యదర్శి రాజశేఖర్ మరియు సర్పంచ్ తనయుడు పంపాపతి స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం వెనుక ఉన్న ఫిల్టర్ బెడ్ ను పరిశుభ్రం చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ నందు పాచి,పిచ్చి మొక్కలు పెరగడంతో వెంటనే ఫిల్టర్ బెడ్ లో పెరిగిన పాచి,పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరచడం జరిగిందన్నారు.అలాగే వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు నీటిని వృద్ధ చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు.అంతేకాకుండా ఏవైనా త్రాగునీటి పరమైన సమస్యలు ఉంటే సర్పంచ్ లేదా కార్యదర్శి కి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

## పాలిటెక్నిక్ ద్వారా చిన్న వయస్సులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు

**విద్యార్థులు విద్యతో పాటు విలువలు పెంపొందించుకోవాలి - ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్**





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 28(రిపబ్లిక్ న్యూస్)**
విద్యార్థులు విద్యతో పాటు విలువలు, సామాజిక సేవ దృక్పథం పెంపొందించుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ అన్నారు. స్థానిక కర్నూలు నగరంలోని టీజీవి కళా క్షేత్రం నందు విద్య అకాడమిలో పాలిటెక్నిక్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు కల్చరల్ అండ్ మోటివేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీ శామ్యూల్ పాల్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదువుకుంటే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. పాలిటెక్నిక్ చదవడం ద్వారా ఉన్నతమైన ఉద్యోగాలు పొంది చిన్న వయసులోనే స్థిరపడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్య అకాడమి డైరెక్టర్ కె వెంకటేశ్వరమ్మ, రాయలసీమ విద్యార్థి జెఎసి చైర్మన్ అడ్వకేట్ కోనేటి వెంకటేశ్వర్లు, విద్యావేత్తలు డాక్టర్ కెవి సుబ్బా రెడ్డి, జి పుల్లయ్య, డాక్టర్ కొట్టే చెన్నయ్య, కార్తీక్ నాయుడు, రఘు వీర్, బాల రాజు, చింతలపల్లి రామకృష్ణ, టి గోపీనాథ్, అంచ పెద్దస్వామి, బుర్రా చంద్ర మోహన్, సురేంద్ర బాపూజీ, ముద్దం మధు సుదన రావు, రిటైర్డ్ ఆర్టీవో కోనేటి చంద్రబాబు, ప్రముఖ జర్నలిస్టు వడ్ల శ్రీకాంత్, రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ సాన మద్దిలేటి, జనసేన పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రేఖ గౌడ్, రాయలసీమ జోన్ కన్వీనర్ పి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బార్లీ పొగాకు రైతు నుండి నేరుగా కొనుగోలు చేయాలి







**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 28(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బర్లీ పొగాకు రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయాలని కోరుతూ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం జిల్లా కార్యదర్శి పంపనగౌడ్ హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం బర్లి పొగాకు కు ధరలు ఆశాజనకంగా ఉండడంతో ఈ సంవత్సరం కూడా రైతులు కర్నూలు జిల్లాలో కర్నూలు కోడుమూరు పత్తికొండ ఆలూరు ఆస్పరి వెల్దుర్తి కృష్ణగిరి ఆదోని ఎమ్మిగనూరు మంత్రాలయం ప్రాంతాలలో రైతులు విస్తారంగా బర్లి పొగాకు పంటను సాగు చేశారు ఐ టి సి జిపిఐ ఆలయన్స్ కంపెనీలు రైతులను ప్రోత్సహించి పొగాకు పంటను వేయించారు పొగాకును రైతుల నుండి క్వింటానికి 15000 రూపాయలు ప్రకారం అగ్రిమెంట్ చేసుకొని పంట చేతికి వచ్చిన తర్వాత ఆ ధర కొనలేమని చేతులెత్తేశారు ఏజెంట్ల ద్వారా నాలుగు వేల రూపాయలు ప్రకారం కొంటామని లేకపోతే కొనలేమని కొనుగోళ్లు ఆపివేశారు ఈ పరిస్థితిలో రైతులు ఎంతో కష్టపడి అప్పులు చేసుకొని పండించిన బర్లీ పొగాకు పంటను గోడౌన్లలో ఉంచుకొని నిరాశతో ఉన్నారు ఆదుకోవలసిన కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు రైతుల పండించిన పూర్తి సరుకును కొనుగోలు చేయడం లేదు గ్రేడింగ్ పేరుతో నాణ్యత పేరుతో ఏజెంట్లు కొనకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు కావున ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బర్లి పొగాకును ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయాలి లేదా ఐటిసి జిపిఐ ఆలయన్స్ కంపెనీల నుండి కొనుగోలు చేయించాలి లేదా కొనుగోలు ఆపివేసిన ఐటిసి జిపిఐ ఆలయన్స్ కంపెనీల మీద క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బర్లి పొగాకును క్వింటానికి18000 ప్రకారం ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలి బర్లి పొగాకును సంక్షేమం బోర్డు పరిధిలోకి చేర్చాలి రైతుల నుండి పూర్తి సరుకును కొనుగోలు చేయాలి అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి రాజా సాహెబ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్యజిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి బసాపురం గోపాల్ కారన్న కోసిగి గోపాల్ ఉమాపతి కారన్న వెల్దుర్తి కృష్ణ డి రాజు గిడ్డయ్య అల్లా బకాష్ మాధవి రబియా పోతమ్మ ఆదాము బిసన్న పర్లి పొగాకు రైతులు పాల్గొన్నారు.

## భూమి పూజ చేసి..మార్కింగ్ ఇచ్చి..పనులు వాయిదా వేస్తున్నారు

### పనులు ప్రారంభించి 65 లక్షలు15 ఆర్థిక సంఘం నిధులు రద్దు కాకుండా కాపాడండి

**పన్నులు చెల్లించే ప్రజలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని PPSS ధర్నా**







**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
నగరపాలక సంస్థ పరిధిలో నిధులు మంజూరై టెండర్లు పిలిచి భూమి పూజ చేసి మార్కింగ్ ఇచ్చి పనులు ప్రారంభించకుండా వాయిదా వేస్తున్నారు. శివారు ప్రాంతాల్లో రోడ్లు వేయాలని అధికారుల చుట్టూ తిరిగి అలసిపోతున్నామని.. కమిషనర్ గారు జోక్యం చేసుకొని న్యాయం చేయాలని రహమత్ నగర్ కాలనీ ప్రతినిధి ఎస్ గరీబ్ భాష, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, శివారు కాలనీల ప్రతినిధులు బి మల్లికార్జున, బి ప్రభాకర్ రెడ్డి కోరారు. పన్నులు చెల్లించే ప్రజలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఈరోజు పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ ఎదుట ధర్నా జరిగింది. ధర్నా కార్యక్రమానికి సివి వర్మ అధ్యక్షత వహించారు. నగరపాలక సంస్థ లో విలీనమై 10 ఏళ్లు గడుస్తున్నా రహమత్ నగర్, టిజిఎల్ కాలనీ, రిచ్ మండ్ కాలనీలో రోడ్లు వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.శాంతినగర్ కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరై రెండేళ్లు అవుతుంది. వెంటనే మురికి కాలువలు నిర్మించి నిధులు రద్దు కాకుండా చూడాలని కమిషనర్ ను కోరారు.శివారు కాలనీలపై నగరపాలక సంస్థ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందన్నారు. అభివృద్ధిలో అసమానతలు జరుగుతున్నాయని అర్జీలు ఇచ్చినా స్పందించడం లేదని అన్నారు. సమానంగా పన్నులు విధిస్తున్న అధికారులు అభివృద్ధిలో మాత్రం అసమానతలను చూపుతున్నారని తెలిపారు.ఈ సమస్యలపై కమిషనర్ గారు వెంటనే స్పందించాలని అర్జీ ఇచ్చారు. బడ్జెట్ పరిస్థితిని చూసుకొని కొత్త రోడ్లు వేస్తామని.. మంజూరైన పనులను పరిశీలించి వెంటనే ప్రారంభిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి యూనుస్, ఎస్ ఆర్ గౌడు, ఎస్ అన్వర్ భాష,ఎల్ నయూమ్,ఎన్ పీటర్,ఎస్ అబ్దుల్లా, బి శశి కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మే 4 వ తేదీన నీట్ UG పరీక్ష నిర్వహణ సందర్భంగా

# పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 28: (రిపబ్లిక్ న్యూస్)**
మే 4 వ తేదీన నీట్ UG పరీక్ష నిర్వహణ సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..
సోమవారం నీట్ UG పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్ లు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4 వ తేదీన నీట్ UG పరీక్ష కర్నూలు నగరం లోని 16 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.. పరీక్షకు 4466 విద్యార్థులు హాజరు కానున్నారన్నారు..ఈ పరీక్ష మే 4 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు.పరీక్ష నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఒక్కొక్క పరీక్షా కేంద్రం వద్ద 2o2 పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను



ఆదేశించారు..అలాగే పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కేంద్రాల వద్ద 163 %దీచీూ ఒవఞఅశీఅ% విధించాలని తహసీల్దార్ లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం ఉండాలని,తాగు నీటి వసతి కల్పించాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయానికి చేరుకునేందుకు అవసరమైన బస్సు సదుపాయాలు కల్పించాలని, రవాణా విషయంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర మెడికల్ స్టాఫ్ తో పాటు, ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద దివ్యాంగ విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా సెంటర్ కు 3,4 వీల్ చైర్ ల చొప్పున ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..సెంటర్లలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేదా అని ముందుగా విజిట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..ప్రశ్నపత్రాలను సేఫ్ కస్టడీ లో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్వో ను ఆదేశించారు.. జిల్లా స్థాయిలో ఒక హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఆర్వో ను ఆదేశించారు..నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదేశించిన విధంగా నీట్ UG పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..
సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, నోడల్ అధికారి పాయల్ ప్రియదర్శిని, డిఎస్పీ బాబు ప్రసాద్, అదనపు డిఎంహెచ్వో డా.భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు..

# ఉత్తమ అధ్యాపకుడు వీవీఎస్ కుమార్





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
క్లస్టర్ ఇంచార్జి వీసీ వి. వెంకట బసవరావు ,ఉత్తమ అధ్యాపకుడు, వివాద రహితుడు డాక్టర్ వీవీఎస్ కుమార్ అని రాయలసీమ యూనివర్సిటీ వీసీ, క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ ఆచార్య వి. వెంకట బసవరావు పేర్కొన్నారు. సోమవారం క్లస్టర్ యూనివర్సిటీ కేవీఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలి సిబ్బంది క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. సుబ్రహ్మణ్య కుమార్ సేవా విరమణ (సూపరన్యుయేషన్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ ఆచార్య వి వెంకటప్రసారావు హాజరయ్యారు. సందర్భంగా వీసీ మాట్లాడుతూ డాక్టర్ వివిఎస్ కుమార్ ఇచ్చిన ప్రతి పనిని సమర్థవంతంగా నిర్వహించారని విద్యార్థులకు బోధన, బోధ నేతర సిబ్బందికి కూడా అందరికీ మంచిగా సేవలందించారని కొనియాడారు. ఆయన శేష జీవితం ఆనందంగా గడవాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని కోరారు. క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్

కట్టావెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ అభివృద్ధిలో పాలు పంచుకున్నారని అన్నారు. కళాశాలలో ఏవైనా సమస్యలు వస్తే పరిష్కరించే వారిని అన్నారు.కళాశాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడుతూ, కాలేజియేట్ విభాగంలో జాయింట్ డైరెక్టర్ గా పనిచేసి కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రిన్సిపల్ (ఎఫ్ఎసిగా) సేవలందించారన్నారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విశిష్ట అతిథులు పాల్గొని డాక్టర్ సుబ్రహ్మణ్య కుమార్ భవిష్యత్ జీవితానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి దేవికరాణి, డాక్టర్ ఎం పద్మావతి, డాక్టర్ యం సి సాహిత్య, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలీసు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమానికి 110 ఫిర్యాదులు....

**విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం**

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి... అధికారులను ఆదేశించిన ఎస్పీ**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**




**నంద్యాల క్రైం, ఏప్రిల్ 28, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 110 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ధన్యవాదములు తెలిపిన వై. నాగేశ్వరరావుయాదవ్



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా మార్కెటింగ్సొసైటీ ఛైర్మన్ తనకు అవకాశంకల్పించినందులకు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి రాష్ట్ర విధ్యాశాఖామాత్యులు గౌ,, శ్రీ నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరరావుయాదవ్కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోజు వారు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో తాను చేసిన శ్రమను గుర్తించిన పార్టీ అధినేత తనపై నమ్మకంతో జిల్లా స్థాయి ఛైర్మన్ పదవిని అప్పగించిన పార్టీ అధినేత నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా యొక్క విధులను నిర్వర్తిస్తాననీ, నాయొక్క నియామకమునకు సహకరించి పార్టీకి చెందిన మంత్రులకు, పార్లమెంట్ సభ్యులకు, శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు పార్టీ రాష్ట్ర మరియు జిల్లా స్థాయి తెలుగుదేశంపార్టీ పెద్దలందరికి మనస్పూర్తిగా అలాగే కూటమి నాయకులకు ధన్యవాదములు తెలియజేయుచున్నాను.

## ముగిసిన కౌలు భూముల వేలం పాటలు....





**రిపబ్లిక్ న్యూస్.( ఏప్రిల్ 28) గడివేముల:** దక్షిణ కాశీగా పేరుపొందిన శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానముకు చెందిన 142 ఎకరాల పొలాన్ని ఆలయ అధికారి రామానుజన్ ఆధ్వర్యంలో కౌలు కొరకు వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలంపాటలో 142 ఎకరాలకు గాను 37 లక్షల 14 వేల రూపాయలు వచ్చియి అని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 12 లక్షల 53 వేల 300 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారి రామానుజన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి వి జనార్ధన్, ఎస్సై నాగార్జున రెడ్డి, ఆలయ సిబ్బంది రమణ, పురోహితులు శ్యామ్ సుందర్ శర్మ, గిరిధర్ శర్మ పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న బోలెరో వాహనం






**మంత్రాలయం ఏప్రిల్ 28( రిపబ్లిక్ న్యూస్)::-** పెద్దకడుబురు మండలం లో రోడ్డు ప్రమాదం జరిగింది. వివరలోకి వెళ్ళితే మండల పరధిలోని హనుమాపురం గ్రామం వద్ద సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది.స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ఆదోని వైపు నుంచి ఎమ్మిగనూరు కు వెళ్తున్న ఆటోను వెనుక వైపు నుంచి బోలెరో వాహనం ఢీకొట్టింది.దింతో ఆటో పల్టీలు కొట్టి రోడ్డు వైపున పడింది. అందులో ఉన్న ప్రయాణికులకు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారందరిని చికిత్స నిమిత్తం కొరకు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.ఆదివారం రాత్రి కూడా అదే ఏరియాలో బైక్ ప్రమాదానికి గురైంది.

## పౌర సరఫరాల గొడం పాయింట్ ను సబ్ కలెక్టర్ తనిఖీ



**ఆదోని,:: ప్రతినిధి ఏప్రిల్ 28(రిపబ్లిక్ న్యూస్)**
ఆదోని పౌర సరఫరాల గొదం పాయింటను సోమవారం ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గొదంలో ఉన్న రేషన్ నిల్వ, మరియు రికార్డ్స్, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం కార్డ్ లబ్ధిదారులకు పంపిణీ చేసే ప్రక్రియలో ఏటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రెవెన్యూ అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ రాముడు, ఉప తహశీల్దారు రవీంద్ర రెడ్డి, పౌరసరఫరాల ఉప తాసిల్దార్ వలి భాష, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల30 తేదీ కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్

**పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడవు.**

**కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి**

**డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ**



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 28 :- (రిపబ్లిక్ న్యూస్)**
కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ నిర్వహణకు పగడ్బందిగా ఏర్పాట్లు చేయాలని డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఈనెల 30 వ తేదీన నిర్వహించే కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా రెవిన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ సమావేశము నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈ నెల 30 వ తేదిన నిర్వహించే కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కర్నూలు జిల్లా కేంద్రంలో 12 సెంటర్లల లో 4584 మంది, ఆదోని లోని 10 సెంటర్లలో 2768 మంది మొత్తం 22 సెంటర్లలో 7352 మంది విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. ఈ పరీక్షలు ఉదయం 11 గంటల నుంచి 1 గంట వరకు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడవని గ్ అన్నారు, ఏపీ ఎస్పీడీసీఎల్ పరీక్ష కేంద్రాల్లో కరెంటు అంతరాయం లేకుండా చూడాలని, పోలీసు అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ వారు పరీక్ష కేంద్రాల వద్ద త్రాగు నీటి సదుపాయం కలిగించాలని, వైద్య ఆరోగ్యశాఖ పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అవసరమైన ప్రథమ చికిత్స కు సంబంధించిన మెడిసిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని డిఆర్ఓ సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయశ్రీ, పాలిటెక్నిక్ ఎగ్జామినేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఓ శ్రీధర్ , కర్నూలు రూరల్ తహశీల్దార్ రమేష్ బాబు, అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఏపీఎస్పీడీసీఎల్ సిబ్బంది, పోలీస్ శాఖ వారు, వైద్య ఆరోగ్యశాఖ వారు, తదితరులు పాల్గొన్నారు.

### పాములపాడులో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, అన్ని వర్గాల వేగుచుక్క, అందరివాడు భారతరత్న

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రపై అద్భుతమైన నాటక ప్రదర్శన







**పాములపాడు ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్:-**
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అన్ని వర్గాల, మరియు కర్షక,కార్మిక వర్గాల వేగుచుక్క, అందరివాడు భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, సామాజికవేత్త డాక్టర్-డి.నాగన్న అన్నారు. మండల కేంద్రమైన పాములపాడులోని, సి.ఎస్.ఐ చర్చి దగ్గర, మరియు ఈరోజు నందికొట్కూరు పట్టణంలోని, పటేల్ సెంటర్లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆధ్వర్యంలో అభ్యుదయ అకాడమీ కళాబృందం వారిచే సామాజిక చైతన్య సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా విశ్వజ్ఞాని భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి నాటక ప్రదర్శన కనుల విందుగా సాగింది. ఈ నాటికి ప్రదర్శనలో అంబేద్కర్ జీవిత విశేషాలు, అతడు ఎదుర్కొన్న కుల వివక్షత, అంటరానితనం సమాజం కోసం అతడు తాపత్రయం పడిన అంశాలు అన్ని చూపించడం జరిగింది. అంబేద్కర్ సమాజంలో కొందరివాడు కాదని, అందరువాడని నిరూపించేందుకే ఈ నాటిక ప్రదర్శన చేయడం జరిగిందని అభ్యుదయ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న, ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు-డి.స్వామన్న, తదితర నాయకులు మాట్లాడుతూ సామాజిక విప్లవ కెరటం, బానిస సంకెళ్ల విముక్తి ప్రదాతలు సమాజం ముందు ఉంచడం కోసము ఆధునిక రంగులతో ఈ నాటక ప్రదర్శనను వేయడం జరిగిందన్నారు. సమాజమే తన కుటుంబంగా భావించి, కన్నా బిడ్డ చావును కూడా వేలివాడల బతుకు భద్రత కోసం త్యాగం చేసిన, సగర్వీరుడు బహుజన సమాజ క్రాంతి వెలుగు రేఖ, మనువాద చీకటిని చీల్చిన బహుజన జ్ఞాన శిఖరం భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ 134 జయంతి మాస ఉత్సవాలలో భాగంగా రాష్ట్రమంతా నెల రోజులపాటు "సంఘం శరణం గచ్చామి అనే కళారూపం" ద్వారా ఆయన జీవిత చరిత్ర గురించి అందరికీ అవగాహన కల్పించడానికి ఏప్రిల్ -22న కర్నూలు జిల్లా నుండి ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం ప్రజానాట్యమండలి దప్పు.వెంకటేశ్వర్లు అంబేద్కర్ గురించి గీతాలు పాడి అందరిని అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ ఉపాధ్యక్షులు మేకల.రాజు, ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు డి.స్వామన్న కళాకారులు డి.వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ మండల నాయకులు టీ.వెంకటేశ్వరరావు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఇండియన్ మెడికల్ పార్లమెంటేరియన్స్ ఫోరమ్

## జాయింట్ కన్వీనర్ గా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
ఇండియన్ మెడికల్ పార్లమెంటేరియన్స్ ఫోరమ్ జాయింట్ కన్వీనర్ గా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని భారత ప్రభుత్వం నియమించింది.ఈ మేరకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, ఇండియన్ మెడికల్ పార్లమెంటరియన్స్ ఫోరమ్ చైరపర్సన్ జగత్ ప్రకాష్ నడ్డా ( జె పి నడ్డా) ఓ ప్రకటన ద్వారా తెలిపారు. గౌరవప్రదమైన పార్లమెంట్ సభ్యులకు భారతదేశంలో ప్రజారోగ్య సమస్యలను పరిష్కరించడంలో అచంచలమైన అంకితభావం, విశేషమైన సహకారాన్ని అందించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. 2006లో ప్రారంభమైనప్పటి నుండి, ఐఎంపీఎఫ్ మన దేశం యొక్క ఆరోగ్య సంరక్షణ ల్యాండ్స్కేప్లో కీలకమైన శక్తిగా ఉద్భవించిందని, శాసన ప్రక్రియలో వైద్య నైపుణ్యాన్ని సజావుగా ఏకీకృతం చేసిందని.అందరికీ ఆరోగ్యం కోసం ఐ ఎం పి ఎఫ్ ఒక స్థిరమైన న్యాయవాది. పార్లమెంటు ఉభయ సభలకు చెందిన వైద్య నిపుణులతో కూడిన ఫోరమ్ యొక్క ప్రత్యేక కూర్పు, క్లిష్టమైన ఆరోగ్య సమస్యలపై ప్రజలకు, పార్లమెంటుకు మధ్య ఉన్న అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడానికి వీలు కల్పిస్తుందన్నారు. మన పౌరుల అవసరాలు, ఆందోళనలు ప్రజారోగ్య విధానాలలో తగినంతగా ప్రతిబింబించేలా చేయడంలో ఈ పాత్ర కీలకమని,సార్వత్రిక ఆరోగ్య కవరేజీని ప్రోత్సహించడం, ఆరోగ్య సంరక్షణ అసమానతలను పరిష్కరించడం, పాలనను మెరుగుపరచడం కోసం ఐ ఎం పి ఎఫ్ యొక్క తిరుగులేని నిబద్ధత అభినందనీయమన్నారు. సభ్యుల సామూహిక నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా, ఫోరమ్ ఆరోగ్య ఫలితాలలో అసమానతలను తగ్గించడానికి దేశవ్యాప్తంగా అందుబాటులో ఉండే సమానమైన ఆరోగ్య సంరక్షణ సేవలను నిర్ధారించడానికి స్థిరంగా కృషి చేసిందని,
ఐఎంపీఎఫ్ లో ఇటీవలి నాయకత్వ పరివర్తన, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ అనిల్ బోండే చైర్పర్సన్గా బాధ్యతలు స్వీకరించడాన్ని గమనించడానికి నేను ప్రత్యేకంగా సంతోషిస్తున్నానన్నారు. డాక్టర్ బోండే అంకితభావం ఫోరమ్ కార్యకలాపాలలో చురుకైన ప్రమేయం అతన్ని ఐఎంపీఎఫ్ మిషన్ను ముందుకు తీసుకెళ్లడానికి ఆదర్శవంతమైన నాయకుడిగా చేసిందని. ఆయన మార్గదర్శకత్వంలో, మన దేశానికి ప్రయోజనం చేకూర్చే ఆరోగ్య విధానాలు, చట్టాలను రూపొందించడంలో ఐఎంపీఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నానని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె పి నడ్డా అన్నారు. ఐఎంపీఎఫ్ యొక్క అన్ని కార్యక్రమాలకు నా క్రియాశీల మద్దతు ఇస్తున్నానని. అందరం కలిసి, ఆరోగ్యకరమైన మరింత సమానమైన భారతదేశం కోసం పని చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గా నాకు అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు.

# విధులలో ప్రతిభ కనబరిచిన వారికి తగిన సత్కారం లభిస్తుంది

**మాదక ద్రవ్యాలను పట్టుకోవడంలో ప్రశంసా పత్రాన్ని అందజేసిన జిల్లా ఎస్పీ.**

**డిజిపి ద్వారా ప్రశంసాపత్రాన్ని, నగదు రివార్డును అందుకున్న కానిస్టేబుల్ గామ శ్రీనివాస్**

**జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఐపీఎస్.**



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్):-** మాదకద్రవ్యాలను పట్టుకోవడంలో మరియు విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరిస్తూ మాదకద్రవ్యాలను నిర్మూలనకు దోహదపడుతున్న కానిస్టేబుల్ గామ శ్రీనివాస్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అభినందించారు. ఈరోజు స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు కానిస్టేబుల్ గామ శ్రీనివాస్ ను పిలిచి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. గామ శ్రీనివాస్ గత సంవత్సరం జిల్లాలో గంజాయి నిర్మూలన కృషి చేయడం జరిగిందని దానికి రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి, లా అండ్ ఆర్డర్ డీజీ మహేష్ భగవత్ మరియు ఇతర ఉన్నతాధికారుల చేతుల మీదుగా నగదు రివార్డును అందుకోవడం జరిగింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రోత్సహించి సిఫారసు చేసిన కారణంగా ఈ అవార్డు మరియు ఈ ప్రశంస లభించిందని గామ శ్రీనివాస్ తెలియజేశారు. సిబ్బంది ఇదేవిధంగా విధులు నందు ఉత్తమ ప్రతిభ కనబరిచి, మాదక ద్రవ్యాలను అరికట్టడంలో తన వంతు పాత్ర పోషిస్తూ ప్రజారక్షణలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరిని గుర్తించి తగిన సత్కారం అందజేస్తామని నగదు రివార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ.

**బాధితుల ఫిర్యాదులను స్వీకరించి, అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ.**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహణ.**

**15 ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ.**





**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 28 రి(పబ్లిక్ న్యూస్):-** ఆదిలాబాద్ జిల్లా ప్రజలు మరియు సుదూర ప్రాంతాల వారు జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కార్యాలయంలో సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారిని సంప్రదించడం జరిగింది. ప్రతి సోమవారం ఆదిలాబాద్ పోలీస్ ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు ముఖ్య అధికారిని కలవడానికి వచ్చిన బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా నేరుగా విని సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పుడు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సేవలకై అందుబాటులో ఉంటూ విధులను నిర్వర్తిస్తుందని సూచించారు. అందిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, పోలీస్ స్టేషన్లో కేసుల పురోగతి, తదితర అంశాలు స్వీకరించబడినవి వాటితో పాటు సివిల్ తగాదాలు తదితర విషయాలలో చట్ట ప్రకారం నడుచుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఎస్ఆర్ వివాహ వార్షికోత్సవ వేడుకలు





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28( రిపబ్లిక్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు బాపు ( పిఎస్ఆర్) వివాహ వార్షికోత్సవ వేడుకలు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎస్ఆర్ అభిమాని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎలుక రాజు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. పి. లవ కుమార్,యాదవ సంఘం నాయకులు ఎలుక భగవాన్ యాదవ్, జక్కుల రవికుమార్ యాదవ్, ఎలుక అంజయ్య యాదవ్, అల్లంల రాజయ్య యాదవ్, నాయకులు జాడి రాజేశం, చింతల అనిల్, మంచినీళ్ల కుమారస్వామి, జువ్వ లక్ష్మణ్, కోమటిపల్లి అఖిల్, ఆరెల్లి బాపురాజు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు లేని పిల్లలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**- కాచం సత్యనారాయణ - సుష్మ దంపతుల సహకారంతో**





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి, వి3 ఛానల్ అధినేత కాచం సత్యనారాయణ – స్వప్న దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారి సహకారంతో తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ఇటీవలే తల్లిదండ్రులకు దూరమైన మారేడుపల్లి గ్రామానికి చెందిన అనాథ పిల్లలకు 25 కిలోల బియ్యం, సుమారుగా 3 వేల నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం పిల్లలతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మారేడు పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, నేరెళ్ల పోచయ్య, రాజేశం,రాజయ్య, స్వరూప,కుమార్, రాజశేఖర్,షరీఫ్, సాయి, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంప్.

**పోలీసులు మీకోసం లో భాగంగా సమ్మర్ క్యాంప్ ఏర్పాటు.**

**మే 1 నుండి 31 వరకు ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహణ.**

**ఆదిలాబాద్, నార్నూర్, ఇంద్రవెల్లి, ఇచ్చోడా 4 చోట్ల నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్**

**యోగ, కరాటే, పిఈటి, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహణ.**

**ఈరోజు నుండి దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్లలో రిజిస్ట్రేషన్.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)** పాఠశాలలో చదువుతున్న రెండవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు మీకోసం లో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ముఖ్యంగా నార్నూర్ దాది కూడా ప్రాంతాలలోని ఆదివాసి విద్యార్థిని విద్యార్థులు సమ్మర్ క్యాంపులో పాల్గొని వివిధ అంశాలలో నైపుణ్యాన్ని పొందవలసిందిగా జిల్లా ఎస్పీ తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఉదయం 7 గంటల నుండి 8:30 గంటల వరకు పోలీసు హెడ్ క్వార్టర్స్ అదిలాబాద్ మరియు ఇచ్చోడ, ఇంద్రవెల్లి, నార్నూర్, పోలీస్ స్టేషన్లో ఏక కాలంగా మే 1 నుండి 31 వరకు సమ్మర్ క్యాంప్ ఉచితంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. కనీసంగా రెండవ తరగతి నుండి పదవ తరగతి వరకు వరకు చదువుతున్న విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. పాల్గొనవలసిన విద్యార్థిని విద్యార్థులు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో ఈనెల 30వ తేదీ లోపు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు నందు పోలీసులు విద్యార్థినీ విద్యార్థులకు కరాటే, యోగ, పిఈటి, వాలీబాల్, కబడ్డీ, క్రీడాంశాలలో శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. ఉత్సాహం ఉన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవలసిందిగా సూచించారు. నాలుగు ప్రాంతాలలో నోడల్ అధికారిగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి- (8712659961) ఉండనున్నారని తెలిపారు.

# సౌదీలో మృతి చెందిన రాజేందర్ కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28( రిపబ్లిక్ న్యూస్)**

ఇటీవల సౌదీ అరేబియా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న రాజేందర్ తో 2007-08 విద్యా సం. లో విద్యనభ్యసించిన మిత్రులు రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించి, రూ. 10000 /- లు ఆర్థిక సాయం అందించి, తమ మిత్రునిపై ఉన్న ఉదారత భావాన్ని చాటుకున్నారు.

# ప్రమాదవశాత్తు లారీ పై నుండి పడి హమాలీ మృతి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**
**ధర్మారం ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**

ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం లారీలో లోడ్ చేసే క్రమంలో లారీ పై నుండి హమాలీ మేడవేణి రాజేశం జారీ పడడం తో తలకి తీవ్ర గాయలయ్యాయి వెంటనే అక్కడ ఉన్న వారు ఆసుపత్రి కి తరలించంగా అతను మార్గ మధ్యలో మరణించాడు

# యాదాద్రి పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

నల్లగొండ,**ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్లాంట్‌లోని మొదటి యూనిట్‌లో ఈ ప్రమాదం జరిగింది. బాయిలర్ నుండి ఆయిల్ కారుతుండగా, దాని కింద వెల్డింగ్ పనులు జరుగుతుండటంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో యూనిట్ ట్రయల్ రన్ కోసం సిద్ధమవుతోంది. అదృష్టవశాత్తు, ప్రాణ నష్టం జరగలేదు, కానీ ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చని భావిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ట్రయల్ రన్‌లో ఉండగానే ఇలాంటి ఘటన జరగడం ఆందోళన కలిగిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్

## గ్రూప్-1 పిటిషనర్లు 20వేల జరిమానా

హైదరాబాద్ ,**ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)** గ్రూప్-1 పై పిటిషన దాఖలు చేసిన పలువురికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అంతేగాకుండా జరిమానా కూడా విధించింది. తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేసిన గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు రూ.20వేల జరిమానా విధించింది. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. టీ-జీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనంలో అవకతవకలు చోటు- చేసుకున్నాయంటూ మొత్తం 19 మంది పిటిషన్ దాఖలు చేశారు. మెమోకు, వెబ్‌సైట్‌లోని మార్కులకు తేడాలున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. రీవాల్యుయేషన్ చేసి మార్కులు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సోమవారం విచారణ చేపట్టారు. పిటిషనర్లు తప్పుడు ప్రమాణ పత్రాలు దాఖలు చేశారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ప్రాథమిక వివరాలను పరిశీలించిన న్యాయస్థానం.. అభ్యర్థులు తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొంది. వాస్తవాలను దాచిపెట్టి కోర్టును తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్లపై చర్యలు తీసుకోవాలని జ్యుడీషియల్ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

# పెద్దపల్లి లో వ్యకి దారుణ హత్య



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో దారుణ హత్య జరిగింది పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన పోలం కుమార్ ను, ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ కత్తితో మెడపై పొడిచి దారుణంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. నిందితుడితో పాటు ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. హత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్




హైదరాబాద్,**ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)** బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసిఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసిఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.



# పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్ **ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)** : హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో చిత్రకారుడు నవీన్ రెడ్డి గీసిన చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మే 4వ తేదీ వరకు ఈ చిత్ర ప్రదర్శన సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కృష్ణతత్తంపై నవీన్ రెడ్డి వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సుల్ జనరల్ జెనిఫర్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంకొండ మూవీ కిష్కింధపురి

బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ప్రజంట్ వరుస సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రాల్లో 'భైరవం' ఇంకా 'టైసన్ నాయుడు' చిత్రాల షూటింగ్ దాదాపు ఫినిషింగ్‌కి రాగా. ఇక ఈ సినిమాలు కాకుండా సాయి శ్రీనివాస్ కెరీర్ తన 11వ సినిమా కూడా రాబోతుంది. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంతో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక గ్రిప్పింగ్ హర్రర్-మిస్టరీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా గురించి..తాజాగా మేకర్స్ ఇప్పుడు అఫీషియల్‌గా సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కి 'కిష్కింధపురి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయగా, ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఎక్సయిటింగ్ ఎక్స్ ప్రెషన్స్‌తో కనిపిస్తున్నారు. చేతుల్లో జ్వాలలు పట్టుకుని, బెల్లంకొండ శ్రీనివాస్ , అనుపమ ఇద్దరు అడవిలో ఏదో వెతుకుతున్నట్లు కనిపించారు. బ్యాక్ డ్రాప్‌లో ఒక బంగ్లా కనిపింయడం థ్రిల్లింగ్ వైబ్‌ని తిసుకొచ్చింది. మొత్తానికి టైటిల్, పోస్టర్ రెండూ మూవీ పై అంచనాలు పెంచగా, ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఏప్రిల్ 29న సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు.

# రావిడపూడి-చిరు సినిమాపై భారీ అంచనాలు

## చిరుకు జోడీగా నయనతార అంటూ వార్తలు



మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు. టాలీవుడ్ లో వరుస విజయాలు అందుకున్న దర్శకులో అనిల్ రావిపూడి ఒకరు. రీసెంట్ గా 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. . ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి కోసం ఓ స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారు. ఇప్పటికే వీరి మధ్య కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. వైజాగ్ లో అనిల్ రావిపూడి తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కథ గురించి మాట్లాడుకుంటే.. ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని, ఈ మూవీ షూటింగ్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అని, ఇంతకు ముందు చిరంజీవి పలు ఇంటర్వ్యూలలో ఇప్పటికే చెప్పేశారు. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి సిస్టర్ రోల్ ఉందని..ఈ పాత్రలో సీనియర్ హీరోయిన్ జ్యోతిక నటించబోతుందని టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో తెలియదు, కానీ ఈ న్యూస్ వైరల్ అవుతుంది. ఇంతకు ముందు చిరు ఇంకా జ్యోతిక 'ఠాగూర్' మూవీలో జంటగా నటించారు. అప్పట్లో ఈ జోడికి మంచి మార్కులు కూడా పడ్డాయి. ఇక ప్రజంట్ జ్యోతిక కూడా ఫుల్ ఫామ్‌లో ఉంది.. వరుస సినిమాలు అలాగే పలు హిందీ సిరీస్‌లో కూడా నటిస్తోంది.

# డ్రాగన్ కయాదు కి బిగ్ ఛాన్స్



ఈ మధ్య కాలంలో తమిళ్‌తో పాటు తెలుగు ఇతర సౌత్ ఇండియన్ భాషల్లో ఎక్కువగా వినిపిస్తున్న హీరోయిన్స్ పేర్లలో కయాదు లోహర్ ఒకటి. ఈ అమ్మడు కన్నడ మూవీ ముగిల్పేటతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ తర్వాత మలయాళ సినిమా పతోన్పథం నూత్తండులో నటించింది. ఆ వెంటనే తెలుగు సినిమా అల్లూరి లో ఈమె నటించింది. కన్నడం, మలయాళం, తెలుగు సినిమాల తర్వాత ఈమెకు మరాఠీ సినిమాలో ఆఫర్ దక్కింది. 2023లో మరాఠి మూవీ ఐ ప్రేమ్ యు సినిమాలో నటించడం ద్వారా తమిళ్ మూవీ 'డ్రాగన్'లో ఛాన్స్ దక్కింది. ప్రదీప్ రంగనాథన్ కి జోడీగా కయాదు లోహర్ ఒక హీరోయిన్‌గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. అంతకు ముందు చేసిన సినిమాలు పెద్దగా హిట్ కాకపోవడంతో ఆఫర్లు అడపా దక్కించుకుంటూ వచ్చిన కయాదు లోహర్ 'డ్రాగన్' సినిమా సూపర్ హిట్ కావడంతో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకుంది. కోలీవుడ్‌లో ఏకంగా స్టార్ హీరో శింబు సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఇప్పటికే ఈమె తమిళ్ మూవీ ఇదయం మురళి లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా ఇంకా విడుదల కాకుండానే తమిళ్ స్టార్ హీరో శింబుతో నటించేందుకు రెడీ అయింది. తాజాగా శింబు 49 చిత్ర యూనిట్ సభ్యులు కయాదు లోహర్ కు వెల్‌కమ్ చెబుతూ సోషల్ మీడియా ద్వారా ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఈ అమ్మడి సొంతం అని డ్రాగన్ సినిమాతో నిరూపితం అయ్యింది.టాలీవుడ్‌లో ఈమె ఇప్పటికే అల్లూరి అనే సినిమాలో నటించింది. కానీ తెలుగులో గుర్తింపు దక్కలేదు. డ్రాగన్ సినిమా తెలుగు వర్షన్ కారణంగా ఈ అమ్మడికి గుర్తింపు దక్కింది. తెలుగులో ఈ అమ్మడికి ఇప్పటికే ఒకటి రెండు ఆఫర్లు వచ్చాయని, చర్చల దశలో ఉన్న ఆ సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అతి త్వరలోనే కయాదు లోహర్ తమిళ్, తెలుగు సినిమాల్లో మరింత బిజీ కావడం ఖాయం అంటూ సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కయాదు లోహర్ ఓకే చెప్పాలే కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆమె ఏడాదిలో అరడజను సినిమాలను చేయగలదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. కయాదు లోహర్ తన కెరీర్‌ను ఆభరణాల ప్రమోషన్‌తో ప్రారంభించింది. 2021లో టైమ్స్ ఫ్రెష్ ఫేస్ కాంపిటీషన్‌లో పాల్గొనడంతో కన్నడ సినిమాలో అవకాశం దక్కించుకుంది. ఇప్పుడు తమిళనాట ప్రముఖ దర్శకుడు రామ్ కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న %రా=%49 చిత్రంలో నటించే అవకాశం దక్కడంతో ముందు ముందు ఈమె నుంచి మరిన్ని పెద్ద ప్రాజెక్ట్‌లు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# అమెరికాలో కన్నప్ప ప్రచారం

## మే 8వ తేదీ నుంచి వరుస ప్రచార కార్యక్రమాలు



మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు. 'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళ్తున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.

# పూరి జగన్నాథ్-విజయ్ సేతుపతి సినిమాలో కన్నడ నటుడు దునియా విజయ్




ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్-ఇండియా చిత్రంలోకి కన్నడ నటుడు దునియా విజయ్ చేరారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ పూరి కనెక్ట్స్ సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే ఈ సినిమాలో ప్రముఖ నటి టబు ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ కలిసి నిర్వహిస్తున్న పూరి కనెక్ట్స్ సంస్థ, తమ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ ప్రకటన చేసింది. "కర్ణాటక నుంచి దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాల్లోకి.. శాండల్‌వుడ్ డైనమో, నటుడు విజయ్ కుమార్ (దునియా విజయ్) గారికి చ%ూబతీఊూవ్‌ష్ట్రబజూఫ్‌ష్ట్రఱ% టీమ్ తరపున స్వాగతం. అందరినీ మంత్రముగ్ధుల్ని చేసే అద్భుతమైన పాత్రలో ఆయన కనిపించనున్నారు" అని నిర్మాణ సంస్థ తమ పోస్టులో పేర్కొంది.ఈ ప్రాజెక్ట్‌లో విజయ్ సేతుపతి కథానాయకుడిగా నటిస్తుండగా, టబు ఒక ఆసక్తికరమైన పాత్రలో కనిపించనున్నారని సమాచారం. కథ, తన పాత్ర నచ్చడంతో టబు వెంటనే ఈ సినిమాకు అంగీకరించినట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఇప్పుడు దునియా విజయ్ కూడా భాగం కావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# సమంత శుభం ట్రైలర్ విడుదల

హీరోయిన్ సమంత నిర్మిస్తున్న తొలి మూవీ 'శుభం'. అంత కొత్తవారితో తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించారు. ఇందులో మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు సమంత. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో సామ్ కూడా కీ రోల్ లో నటించారు. కామెడీ, హర్రర్ నేపథ్యంలో రూపొందించిన ఈ సినిమా మే 9న విడుదల కానుంది.



# డోలో 650 యమ డేంజర్

## ఇది చాక్లెట్ కాదు ట్యాబ్లెట్ ✔ ఎక్కువ తీసుకుంటే సమస్యలు




**కర్నూలు బ్యూరో, ఏప్రిల్ 25 ( రిపబ్లిక్ న్యూస్):**
డోలో 650 యమ డేంజర్ అన్న సంగతి చాలా మందికి తెలియదు. చిన్నపాటి జ్వరం వస్తే చాలు చాక్లెట్ మాదిరి తింటేనే ఉంటారు. నొప్పులు ఉన్నాయని మాత్రలు వేసుకుంటారు. ఈ వినియోగం ఎక్కువ ఐపోయింది.
ఈ ట్యాబ్లెట్ గురించి ఒక భారతీయ-అమెరికన్ వైద్యుడు ట్వీట్ చేసిన తర్వాత, దేశంలో దాని గురించి చర్చ ప్రారంభమైంది. భారతీయ ప్రజలు ఈ ఔషధాన్ని చాక్లెట్ లాగా తింటున్నారు. దేశంలో ఒక్క రోజులోనే ఈ ఔషధం యొక్క 7.5 కోట్ల స్ట్రిప్‌లు వినియోగించబడ్డాయి. జ్వరంతో పాటు, తలనొప్పి, శరీర నొప్పులు, ఇతర చిన్న అనారోగ్యాలకు వైద్యుడిని సంప్రదించకుండానే ఈ మందును తీసుకుంటున్నారు. ఈ ఔషధం అనేక తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగి ఉందని హెచ్చరిస్తున్నారు వైద్యులు..

### కరోనా కాలం నుండి

కరోనా కాలం నుంచి డోలో 650 దేశంలోని అనేక సాధారణ వ్యాధులకు చికిత్సగా మారింది. జ్వరం, తలనొప్పి లేదా శరీర నొప్పి ఏదైనా సరే.. ప్రజలు వైద్యుడిని సంప్రదించకుండానే డోలో ట్యాబ్లెట్ తీసుకుంటున్నారు. డోలో తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారమవుతుంది.. కానీ దాని వల్ల అనేక తీవ్రమైన దుష్ప్రభావాలు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. డోలో 650 ట్యాబ్లెట్ అధిక వినియోగం ఆందోళన కలిగించే విషయం అని పేర్కొంటున్నారు.
భారతదేశంలో డోలో 650 వినియోగం గురించి ఒక అమెరికన్ వైద్యుడు ట్వీట్ చేస్తూ.. భారతీయులు డోలో 650 ని చాక్లెట్ లాగా తింటున్నారంటూ షాకింగ్ విషయాలను పంచుకున్నాడు.. దేశంలో ఒక్క రోజులోనే ఈ ఔషధం యొక్క 7.5 కోట్ల స్ట్రిప్‌లు వినియోగించారంటూ షాకింగ్ విషయాలు సైతం వెల్లడయ్యాయి.డోలో 650 కరోనా కాలంలో ఎక్కువగా వినియోగించారు.. ఈ సమయంలో జ్వరంతో బాధపడుతున్న రోగులకు ఈ ఔషధం ఇచ్చారు.. కరోనా కాలం గడిచిపోయింది, కానీ దేశంలో దాని వాడకం మాత్రం ఆగలేదు. డోలో 650 కి సంబంధించి వైద్యులకు ఆర్థిక ప్రయోజనాలను అందించే కేసు కూడా వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం, ఈ ఔషధం దేశవ్యాప్తంగా వాడుకలో ఉంది. ఈ ఔషధాన్ని కూడా వైద్యుడి సలహా లేకుండా చాలా మంది తీసుకుంటున్నారు. కొంతమంది ఈ ఔషధాన్ని చాలా రోజుల పాటు తీసుకుంటూనే ఉంటున్నారని.. డాక్టర్ సలహా లేకుండా, అవసరం లేకుండా ఈ ఔషధం తీసుకోవడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు కలుగుతాయని తెలిసినా.. ఆలోచించకుండా తీసుకోవడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొంటున్నారు.

### ప్రిస్క్రిప్షన్ లేకుండానే అందుబాటులో..

మెడికల్ స్టోర్ నుండి డోలో 650 కొనడానికి ప్రిస్క్రిప్షన్ అవసరం లేదు. దుకాణ నిర్వాహకులు ఈ మందును అడిగిన వెంటనే ఇస్తారు. కరోనా కాలంలో సాధారణ జ్వరానికి ఈ మందును వాడాలని వైద్యులు సూచించారు. కానీ ఇప్పుడు, సులభంగా లభ్యత కారణంగా, ఈ ఔషధం అనేక ఇతర వ్యాధులకు కూడా ఉపయోగించబడుతోంది. అయితే ఆ వ్యాధులను మందులు లేకుండా కూడా నయం చేయవచ్చు. ఈ ఔషధం తక్షణ ప్రభావం.. ఉపశమనం కారణంగా ప్రజలు దీనిని ఎక్కువగా తీసుకుంటున్నారు.

### దుష్ప్రభావాలు ఏమిటి?..

ఈ ఔషధాన్ని అవసరం లేకుండా లేదా అధికంగా తీసుకోవడం వల్ల అలెర్జీ వస్తుందని వైద్యులు అంటున్నారు. ఇది మాత్రమే కాదు, ఈ ఔషధాన్ని నిరంతరం తీసుకోవడం వల్ల తీవ్రమైన కాలేయం, మూత్రపిండాల సమస్యలు వస్తాయి. ఈ ఔషధం తీసుకోవడం వల్ల ఒత్తిడి కూడా పెరుగుతుంది. ఈ ఔషధం అధిక మోతాదు కూడా తీవ్రమైన కాలేయ వైఫల్యానికి కారణమవుతుందని అనేక పరిశోధనల ద్వారా నిరూపించబడింది. ఈ ఔషధం శరీరం లోపల తీవ్రమైన అనారోగ్య లక్షణాలను అణిచివేస్తుంది.. కానీ.. ఇది భవిష్యత్తులో ప్రమాదాన్ని పెంచుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### వైద్యులు ఏం చెబుతున్నారంటే..

ఈ ఔషధాన్ని ప్రిస్క్రిప్షన్ మీద మాత్రమే తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. తేలికపాటి జ్వరానికి మందులు లేకుండా చికిత్స చేయడానికి ప్రయత్నించాలి. తలనొప్పి, శరీర నొప్పికి మరికొన్ని చర్యలు తీసుకోవచ్చు. ఈ ఔషధాన్ని నిరంతరం తీసుకోవడం వల్ల, కొంత సమయం తర్వాత అది పనిచేయడం మానేస్తుంది. ఆ తర్వాత ఈ మందు తీసుకోకూడదు. ఎటువంటి ప్రభావం చూపకపోయినా ఔషధం తీసుకోవడం వల్ల తీవ్రమైన సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే.. డోలో 650 ట్యాబ్లెట్ తీసుకునేముందు జాగ్రత్త తప్పనిసరి.. వైద్యుల సలహా లేకుండా అస్సలు తీసుకోవద్దు..

# ఉపాధి వేతన దారులకు ప్రతి రోజు లక్ష పనిదినాలు కల్పించండి

## కేటాయించిన లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి సారించండి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 28, రిపబ్లిక్ న్యూస్ :-**
గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వేతన దారులకు ప్రతి రోజు లక్ష పనిదినాలు తప్పనిసరిగా కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఎపిడిలను ఆదేశించారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూమ్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఉపాధి హామీ లక్ష్యాపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద వేతన దారులకు ప్రతి రోజు లక్ష పనిదినాలు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, నందికొట్కూరు, వెలుగోడు, పగిడ్యాల మండలాల్లో తక్కువ వేజ్ రేటు రావడం జరిగిందన్నారు. అదే విధంగా బనగానపల్లె, బేతంచెర్ల మండలాల్లో ఉపాధి లక్ష్యాల సాధనలో తక్కువ పురోగతి ఉందన్నారు. ఔకు, నందికొట్కూరు మండలాల్లో ఉపాధి వేతన దారుని సగటు కూలి అధిక శాతం సాధిస్తుంటే... కొత్తపల్లి, వెలుగోడు, పాములపాడు మండలాలు తక్కువ రేటు రావడానికి గల కారణాలు ఏంటి అని కలెక్టర్ ప్రశ్నించారు. పనులు హాజరైన ఉపాధి హామీ వేతనదారులకు నమోదు చర్యలు చేపట్టి చెల్లింపు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేటాయించిన లక్ష్యాలపై మూడు నెలలు కష్టపడి చేస్తే మంచి పురోగతి సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.ఫామ్ ఫాండ్స్ కు సంబంధించి 2500 మంజూరు కాగా 2008 గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. సంజామల, కొత్తపల్లి మండలాల్లో తక్కువ పురోగతి సాధించారని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా అన్ని ఫార్మ్ పాండ్స్ ను గురువారం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల నీటి తొట్లకు సంబంధించి 637 మంజూరు కాగా అందులో 227 మాత్రమే పూర్తి అయ్యాయని కొత్తపల్లి, ఉయ్యాలవాడ, పాములపాడు, దొర్నిపాడు మండలాల్లో తక్కువ పురోగతి సాధించారని ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల షేడ్స్ సంబంధించి దొర్నిపాడు, సిరివెళ్ల మండలాల్లో కూడా పురోగతి శాతం తక్కువగా ఉందని వాటిలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నీటి తొట్లు, పశువుల నీటి తొట్లు, పశువుల షేడ్స్ పై దృష్టి సారిస్తుందని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

# కిషోర్ వికాసం ప్రత్యేక కార్యక్రమంపై అవగాహన కల్పించండి

## బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టి కృషి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్, 28, రిపబ్లిక్ న్యూస్ :-**
మే 2వ తేది నుండి జూన్ 12వ తేది వరకు 12 రకాల థీమ్స్ తో కిషోర్ వికాసం ప్రత్యేక కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి రాజుకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జిల్లా స్థాయి కిషోర్ వికాస సమ్మర్ క్యాంపు కార్యక్రమ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టి కృషి చేయడం ద్వారానే వాటిని పూర్తి స్థాయిలో రూపుమాపే అవకాశం ఉంటుందన్నారు. కిషోర్ వికాస సమ్మర్ క్యాంపు కార్యక్రమం ద్వారా మే 2వ తేది నుండి జూన్ 12వ తేది వరకు 12 రకాల థీమ్స్ లలో ఎంఎస్కే, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, విఓఎలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా 15 సం.ల నుండి 18 సం.ల మధ్య ఉన్న బాలికలతో పాటు వారి తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా జూన్ 4వ తేది నుంచి జూన్ 10వ తేది వరకు గ్రామ పంచాయతీ పరిధిలో కూడా చిల్డ్రన్ గ్రామ సభ నిర్వహించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలన్నారు. వివాహాలను తప్పనిసరిగా రిజిస్టర్ చేయడం ద్వారా బాల్య వివాహాల పరిమితి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థినిలు డ్రాప్ ఔట్స్ అయితే వారిని తిరిగి పాఠశాల/కళాశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఎపిఎంలు, సూపర్వైజర్లు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# 30,985 ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాం

**రీఓపెన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి**
**-పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణ వేగవంతం చేయండి**
**పిజిఆర్ఎస్ కు 200 దరఖాస్తులు**
**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 28, రిపబ్లిక్ న్యూస్ :-**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన 32,796 దరఖాస్తులలో ఇప్పటివరకు 30,985 ఫిర్యాదులను పరిష్కరించామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్వో రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులలో ఇప్పటివరకు 30,985 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. రీఓపెన్ అయిన 59 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న 1811 దరఖాస్తులను వితిన్ ఎస్ఎల్ఎ లోగా పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక పరిష్కార స్థితిపై కొత్త ట్యాగ్ విధానాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. సమస్యను పూర్తిగా పరిష్కరించి అర్జీదారుడు లబ్ధి పొందినప్పుడు “%జఅఓవఅ దీవఅవటఅవం%” అనే టాగ్ ను, ఫిర్యాదును పరిష్కరించలేని సందర్భాల్లో “%ఝఅ%’% ఎవ ఎశీఅవ%” ను ఎంచుకొని అందుకు తగ్గ కారణాలను తప్పనిసరిగా పేర్కొవాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదుల అర్జీదారుల అభిప్రాయ సేకరణ వేగవంతం చేసి వంద శాతం పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా పెండింగ్ లో ఉన్న 157మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా, సిటిజన్ ఈ-కేవైసీ, 637 వర్క్ ఫ్రం హోం డేటా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 24శాతం మంది మాత్రమే మొబైల్ యాప్ వినియోగిస్తున్నారని ఇంటింటికి వెళ్లి మొబైల్ ఉన్న ప్రతి ఒక్కరి చేత నంబర్ సేవ్ చేయించి హాయ్ అని మెసేజ్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.**
1) గోస్పాడు మండలం బీ సీ కాలనీకి చెందిన పెద్ద సుబ్బయ్య తనకు కాలు విరిగిందని ప్రభుత్వం తరుపున మూడు చక్రాల సైకిలు లేదా బ్యాటరీ బండి మంజూరు చేయడంతో పాటు వికలాంగుల పెన్షన్ ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.
2) నందికొట్కూరు మండల కేంద్రానికి చెందిన ఎస్.మహబూబ్ బి తనకు జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామ పొలిమేర లో సర్వే నంబర్ 366/2%జ1ూ% లో 5 ఎకరాల పొలం ఉన్నదనీ మా పక్కన ఉన్న పొలం వ్యక్తులు మా 5 ఎకరాల పొలంలోని 3 ఎకరాలు కబ్జా చేసి పంటలు వేసుకుంటున్నారని మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
3) చాగలమర్రి మండల కేంద్రానికి చెందిన షేక్ అబ్దుల్ ఖాదర్ తాను పక్షవాతం వలన రెండు కాళ్ళు పనిచేయడం లేదని తను ఏపని చేయలేక కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉన్న కారణంగా వికలాంగుల పెన్షన్ కు దరఖాస్తు చేసుకోగా అది తిరస్కరించబడిందని తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారుఇంకా ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఎ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# పి4 సర్వే ద్వారా 43,021 బంగారు కుటుంబాలను గుర్తించాం

## త్వరలో ల్ రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్, 28, రిపబ్లిక్ న్యూస్ :-**
పి4 సర్వే ద్వారా గుర్తించిన 43,021 బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శులను అన్వేషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలించేందుకు గాను పి4 (ప్రజా-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం) సర్వే చేసి రాష్ట్రంలో ఉన్న సంపన్నులను మార్గదర్శులుగా, అత్యంత పేదవారిని బంగారు కుటుంబాలుగా గుర్తించి వారికి అవసరమైన చేయూతను ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 43,021 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. అదే విధంగా జిల్లా పరిధిలో ఉన్నత స్థాయి వ్యక్తులను గుర్తించి మార్గదర్శులుగా నమోదు చేయాలని మండల తహశీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు కూడా మార్గదర్శి కుటుంబాలను స్ఫూర్తిగా తీసుకొని బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వాలని కోరారు. ఇందులో భాగంగానే రెడ్ క్రాస్ సంస్థ వారు చెంచు కుటుంబాలను ప్రోత్సాహం ఇచ్చేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు.

### బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ప్రారంభం

లిజిల్లా కేంద్రంలో కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో త్వరలో రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీలో వెయ్యి రూపాయలు చెల్లిస్తే జీవితకాలం సభ్యత్వం ఉంటుందని, 12 వేలు చెల్లించి వైస్ ప్యాట్రాన్ గా, 25 వేలు చెల్లించి ప్యాట్రాన్ గా ఉండే అవకాశం ఉందని, ప్యాట్రాన్, వైస్ ప్యాట్రాన్ కు ప్రెసిడెంట్ చేతుల మీదుగా సర్టిఫికేట్, మిగతా వారికి గవర్నర్ చేతుల మీదుగా సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు వెయ్యి రూపాయలు, ఆధార్ కార్డు, 2 ఫోటోలు ఇచ్చి శాశ్వత సభ్యత్వం పొందాలన్నారు. సభ్యత్వం పొందిన వారికి అవసరమైనప్పుడు లేదనకుండా బ్లడ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అప్కాస్ కు సంబంధించి ఒప్పంద ప్రాతిపదికిన సిబ్బందిని నియమించుకోవడానికి అధికారులు నేరుగా ఫైల్ ను జిల్లా ఇంచార్జి మంత్రి పంపుతున్నారని అలా కాకుండా జిల్లా కలెక్టర్ నుండి ఫైల్ పంపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలకు వెళ్లినప్పుడు ప్రజల నుండి వివిధ రకాల వినతులు ఇవ్వడం జరుగుతుందని వాటిని కూడా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com